దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
మంగళవారం । 5 । మే । 2026

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**దళారుల బారి నుంచి రైతులకు రక్షణ మద్దతు ధరతో అధిక లాభం**



తొలి సమయం కొత్తగూడ 04 మే 2026

డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, కొత్తగూడ మండలం వేలుబెల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ వజ్జ అక్షయ్ వర్మ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వజ్జ అక్షయ్ వర్మ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ముఖ్యంగా దళారుల చేతిలో మోసపోకుండా, రైతులు తమ ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వానికి విక్రయించే అవకాశం కలుగుతుందని తెలిపారు. దీనివల్ల రైతులకు మద్దతు ధర పూర్తిగా లభించడం, తూకం లో మోసాలు లేకపోవడం, చెల్లింపులు పారదర్శకంగా జరగడం వంటి ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. ఇలాంటి కేంద్రాల ద్వారా రైతులు మధ్యవర్తులపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా, న్యాయమైన ధరకు ధాన్యాన్ని అమ్ముకొని అధిక లాభాలు పొందగలరని ఆయన పేర్కొన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సక్రమమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొజ్జ సునీల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, రాజు, అలాగే గ్రామ రైతులు పాల్గొన్నారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు వెల్లడించారు.

## గోవుల అక్రమ రవాణా అడ్డుకున్న పోలీసులు ఇద్దరు అదుపులో వాహనం స్వాధీనం



తొలి సమయం కొత్తగూడ 04 మీ 2026

కొత్తగూడ మండలంలో ఈరోజు గోవులు మరియు లేగదూడలను అక్రమంగా తరలిస్తున్న ఘటనను పోలీసులు అడ్డుకున్నారు. ఇల్లందు వైపు నుండి కొత్తగూడ గుండా గోవులను తరలిస్తున్నారని అందిన సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వజీనాపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళను, కొమ్మాల గ్రామానికి చెందిన భూక్య శంకర్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. గోవులను తరలించడానికి ఉపయోగించిన మహీంద్ర బొలెరో వాహనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గోవులు మరియు లేగదూడలను సురక్షితంగా గోశాలకు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్‌కుమార్ మాట్లాడుతూ, మూగజీవాల అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని, ఇలాంటి ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వనపర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి



తొలి సమయం శ్రీరంగాపూర్ మే 4

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన వనపర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి . ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెబ్బేరు. మార్కెట్ చైర్మన్. ప్రమోదిని రెడ్డి వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి. మరియు . వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ రెడ్డిచర్ల శ్రీహరి రాజు. రైతులు గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉవ్వెత్తున ఎగసిన రైతన్నల నిరసన!



**గూడూరు మండల కేంద్రంలో**

**జాతీయ రహదారి దిగ్బంధం**

**మొక్కజొన్న కొనుగోళ్లు చేపట్టాలని, గన్నీ బ్యాగులు ఇవ్వాలని డిమాండ్**

**కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు..**

**భారీగా ట్రాఫిక్ జామ్**

తొలి సమయం కొత్తగూడ 04 మే 2026

గూడూరు మండలంలో అన్నదాతలు రోడ్డెక్కారు. పండించిన మొక్కజొన్నను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. గన్నీ బ్యాగుల కొరతతో కొనుగోళ్లు జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తమ సమస్యలు పరిష్కరించాలంటూ రైతులు జాతీయ రహదారిపై బైఠాయించారు. కష్టపడి పండించిన మొక్కజొన్న ధాన్యం కళ్లాల్లోనే ఆరిపోతోందని, అకాల వర్షాల ముప్పు పొంచి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలి. ధాన్యం నింపడానికి అవసరమైన గన్నీ బ్యాగులను (సంచులను) తక్షణమే సరఫరా చేయాలి. కొనుగోలు ప్రక్రియలో జాప్యాన్ని నివారించి, మద్దతు ధర కల్పించాలి. మొక్కజొన్న ధాన్యాన్ని ప్రధాన రహదారిపై పారబోసి రైతుల నిరసన తెలిపారు రైతుల ఆందోళనతో జాతీయ రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఉన్నతాధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు కదిలేది లేదని రైతులు భీష్మించుక కూర్చున్నారు. నెల రోజులుగా పంట చేతికొచ్చినా అమ్ముకుందామంటే సంచులు లేవంటున్నారు. అటు ఆకాశం వైపు చూస్తే వర్షం వస్తుందేమోనని భయమేస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి మా ధాన్యం కొనుగోలు చేయాలి, లేదంటే ఈ ధర్నాను మరింత ఉధృతం చేస్తాం.

## పెద్దమ్మ గుడి నిర్మాణమునకు విరాళామందించిన దాత



తొలి సమయం శ్రీరంగాపూర్ మే 4

శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో సోమవారం రోజున పెద్దమ్మ గుడి నిర్మాణం కొరకు వెంకటాపూర్ గ్రామ కులస్తులు దైవ భక్తితో విరాళం అందించడం జరిగింది. గ్రామంలో అన్ని కులస్తులు తన వంతు ఆర్థిక సాయం అందించారు . కాబట్టి పెద్దమ్మ గుడి నిర్మాణం కు1) ఈరపాగ పెద్ద బాలయ్య వారి కుమారులు కృష్ణయ్య పరుశురాముడు 5151 వేల రూపాయలుగ్రామ పెద్దలకు దేవాలయ మేనేజ్మెంట్ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భారతి ఎల్ల గౌడ్ గ్రామ అధ్యక్షులు వెంకట స్వామి మాజీసింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ మండల జర్నలిస్ట్ శంకర్ నాయుడు రామసముద్రం సహకార సంఘం అధ్యక్షులు తెలుగు మన్యం దశరథం ఎరుకలి హనుమంతు రాము గౌడ్ సుగ్రీవుడు బుక్క ఆనంద్ మంగలి ఆంజనేయులు రాఘవేందర్ నరేష్ మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాగసానిపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు



తొలి సమయం శ్రీరంగాపూర్ మే 4

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఇరువురు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి మాట్లాడుతూ, అన్నదాతలు ఎవరు కూడా అధైర్య పడరాదని, వారు సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఆమే పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వారు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో విక్రయించవచ్చునని దళారుల మాటలు నమ్మే మోసపోకూడదు వారు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే అన్నదాతలకు ఎలాంటి సమస్యలు రానివ్వకుండా నిర్వాహకులు ప్రత్యేక దృష్టి దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుజాత, సీఈవో శివ, ఆనంద్ రెడ్డి, భీరం రాజశేఖర్ రెడ్డి, రామ్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, రాజశేఖర్ యాదవ్, నిర్వాహకులు మార్ల కురుమూర్తి, శేఖర్ నాయుడు, గోవిందు, రాముడు, పరమేష్, మారుతయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు అధికారుల అలసత్వం

**మందస్తు ప్రణాళిక లేక రైతులను**

**గోస పెడుతున్న ప్రభుత్వం**

**తడిసిన వరి ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనాలి**



తొలి సమయం తొర్రూరు మే 4

తొర్రూర్ మండలం చికటయపాలెం గ్రామంలో వరి ధాన్యం తడిసిన రైతులు ఎండలకు అరవోసి 15 రోజులు కావస్తున్నా కానీ అధికారుల అలసత్వం వలన ఇప్పటికి కాంటాలు కూడా కాలేని పరిస్థితి నిన్న వచ్చిన వడ గాల్పులు తోనే తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు మందస్తు ప్రణాళికలు ఉంటే ఈపాటికి వరి ధాన్యం కల్లాల మీద కెళ్ళి వెళ్లి పోవాల్సిన పరిస్థితులు ఎండలు ముదురుతున్న గాని రైతాంగానే ఇబ్బంది పెడుతూ చూసి చూడనట్టు వదిలి వేస్తున్న అధికారులు ఇకనైనా రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని తక్షణమే కాంటా చేయాలని రైతులు వాపోతున్నారు ఇట్టి కార్యక్రమంలో తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షుడు సీతారాములు మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ సమావేశం

**43 అంశములు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం**



తొలి సమయం తొర్రూరు మే 4

తొర్రూరు మున్సిపల్ లో ఉన్న సమస్యలను ఈ వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని, పారిశుధ్య పనులు, వీధి దీపాలు, అన్ని వార్డులలో నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ శ్యాం సుందర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రస్తుత వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా అన్ని వార్డులకు పంపిణీ చేస్తున్నామని, పారిశుధ్య పనులు కూడా ఎప్పటికప్పుడు చేయిస్తున్నామన్నారు. సమావేశంలో వైస్ చైర్ పర్సన్ సోమ రజని మరియు కౌన్సలర్లు మరియు కార్యాలయ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## వడ్ల కోనుగోలు కేంద్రం ప్రారంభం



తొలి సమయం పెబ్బేరు మే 4

ఈరోజు పెబ్బేరు మండలం అయ్యావారిపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఘనంగా పూజ చేసి, కొబ్బరికాయలు కొట్టి, స్వీట్స్ పంపిణీ చేసి ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, రామ్ రెడ్డి, వెంకటేష్ సాగర్, యుగంధర్ రెడ్డి, రణధీర్ రెడ్డి, లక్ష్మణ్ నాయుడు, ముత్త రాములు, ముత్త కృష్ణయ్య నాయుడు రామన్ గౌడ్ , ప్రభాకర్ గౌడ్, బాలకృష్ణ నాయుడు , కర్ణాకర్ నాయుడు, వెంకటేష్ సాగర్, లగి శెట్టి బాలరాజు, నవీన్ నాయుడు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.